రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలి

కొండమడుగులో రజతోత్సవ సభ కోసం సమావేశమైన బీఆర్ఎస్ నాయకులు

బీబీనగర్, ఏప్రిల్ 25 : ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు కార్యకర్తలు భారీగా తరలిరావాలని ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, కొండమడుగు గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండలంలోని కొండమడుగులో శుక్రవారం రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు సన్నాహక సమావేశం నిర్వహించారు. నాయకులు వాకిటి గణేశ్‌రెడ్డి, కడెం చంద్రశేఖర్, కడెం సాయిలు, గాండ్ల బాల్‌రాజు పాల్గొన్నారు.

కూల్చిన దిమ్మెను పునర్నిర్మించాలని ధర్నా

దండు మల్కాపురం గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్ వద్ద ధర్నా చేస్తున్న ఐఎన్‌టీయూసీ నాయకులు

చౌటుప్పల్ రూరల్, ఏప్రిల్ 25 : చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామ పరిధిలోని గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్ ఎదుట శుక్రవారం ఐఎన్‌టీయూసీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఇటీవల ఇండస్ట్రియల్ పార్క్ వద్ద ఐఎన్‌టీయూసీ యూనియన్‌కు సంబంధించిన జెండాను నిర్మించారు. దానిని నాలుగు రోజుల క్రితం పార్క్ అధికారులు కూల్చివేశారని, కూల్చిన దిమ్మెను తక్షణమే పునర్నిర్మించాలని డిమాండ్ చేశారు.

తల్లిదండ్రుల పోషణ చూడకపోవడం చట్టరీత్యా నేరం

సీనియర్ సిటిజన్స్ పోస్టర్స్‌ను ఆవిష్కరిస్తున్న తాసీల్దార్ శేషగిరిరావు తదితరులు

అడ్డగూడూరు, ఏప్రిల్ 25 : వృద్ధాప్యంలో తమ తల్లిదండ్రుల పోషణ బాధ్యత చూడకపోతే వారి పిల్లలకు చట్టారీత్యా 3 నెలల జైలు శిక్ష, రూ.5వేల జరిమానా ఉంటుందని సీనియర్ సిటిజన్ మండలాధ్యక్షుడు కానుగల రాము తెలిపారు. తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజన్స్ పోస్టర్‌ను శుక్రవారం స్థానికంగా తాసీల్దార్ శేషగిరిరావు, ఎస్ఐ నాగరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ వృద్ధ తల్లిదండ్రులను సంరక్షణ పట్టించుకోకపోతే పిల్లలకు ఇచ్చిన ఆస్తులను తిరిగి తీసుకునే అధికారం ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి బైరెడ్డి రాంరెడ్డి, ఉపాధ్యక్షుడు కొల్గూరి రాములు, కార్యవర్గ సభ్యులు బండి యాదగిరి, కంచగట్ల వీరయ్య, సాయిలు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామి దేవాలయం నిర్మాణానికి విరాళం

విరాళం అందజేస్తున్న నార్మాక్స్ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి తదితరులు

మోత్కూరు, ఏప్రిల్25 : మోత్కూరు మున్సిపాలిటీ పరిధి జటంగిబావి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మల్లికార్జునస్వామి దేవాలయానికి దాతలు విరాళం అందజేశారు. ఆలయంలో విగ్రహానికి బీఆర్ఎస్ నాయకుడు, నార్మాక్స్ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి రూ.71 వేలు, ధ్వజ స్తంభం నిర్మాణానికి పాటిమట్ల బీఆర్ఎస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు బూడిద ప్రవీణ్ రూ.60 వేలు ఇచ్చారు. శుక్రవారం గ్రామంలోని ఆలయం వద్ద దాతలు ఆలయ కమిటీ ప్రతినిధులకు అందచేశారు.

వాహనాల తనిఖీ

మోత్కూరు, ఏప్రిల్ 25 : మున్సిపాలిటీ కేంద్రంలో పోలీసులు వాహనాల తనిఖీలను నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని జగ్జీవన్‌రామ్ చౌరస్తాలో రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేసి పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఐ డి నాగరాజు, పోలీసులు పాల్గొన్నారు.

ప్రభుత్వ అంచనా ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలి

కొలనుపాకలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహిస్తున్న ఎంపీడీఓ సత్యాంజనేయప్రసాద్

ఆలేరురూరల్, ఏప్రిల్25 : ప్రభుత్వ అంచనా ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని ఎంపీడీఓ సత్యాంజనేయప్రసాద్ అన్నారు. మండలంలోని కొలనుపాకలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాల కోసం శుక్రవారం ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చింతకింది రామకృష్ణ, గ్రామ పంచాయతీ సిబ్బంది మామిడాల నర్సింహులు, షమీర్, ఆకుల శ్రీనివాస్ ఉన్నారు.

బ్యాంకు భవన ప్రారంభోత్సవానికి రావాలని ఆహ్వానం

మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న పోచంపల్లి బ్యాంక్ చైర్మన్ తడక రమేశ్

భూదాన్‌పోచంపల్లి ఏప్రిల్ 25 : పట్టణ కేంద్రంలోని పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ నూతన భవనం మే 1న ప్రారంభించేందుకు రావాలని కోరుతూ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును శుక్రవారం హైదరాబాద్‌లో బ్యాంక్ చైర్మన్ తడక రమేశ్, వైస్ చైర్మన్ భారత రాజేంద్ర ప్రసాద్ కలిశారు. అనంతరం ఆహ్వాన పత్రికను అందజేశారు. వారి వెంట భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, జిల్లా నాయకులు తడక వెంకటేశ్, భారత లవకుమార్, కొట్టం కరుణాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

రజతోత్సవ సభకు జాతరలా తరలిరావాలి

- బీఆర్ఎస్ ఆత్మకూరు(ఎం) మండలాధ్యక్షుడు చందర్‌గౌడ్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చందర్‌గౌడ్

ఆత్మకూరు(ఎం), ఏప్రిల్25 : ఈ నెల 27న నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ నాయకులు, అభిమానులు వేలాదిగా తరలిరావాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్ అన్నారు. మండలంలోని సింగారంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్యనాయకుల సమావేశంలో మాట్లాడారు. మండలంలోని ప్రతి గ్రామం పార్టీ జెండాలను ఎగురవేసి జాతరలా సభకు తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు ఉప్పలయ్య, వెంకటేశ్‌గౌడ్, దశరథగౌడ్, అరుణ, యాదగిరి, సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, రాములు, శ్రీహరి, శంకర్, విజయ్, ఉపేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలకు సిద్ధం

- పార్టీ జెండాల ఆవిష్కరణకు దిమ్మెల ముస్తాబు

రామన్నపేట : పల్లివాడలో బీఆర్ఎస్ దిమ్మెను శుభ్రం చేస్తున్న పార్టీ శ్రేణులు

రామన్నపేట, ఏప్రిల్25 : బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాల వేడుకలను పండుగ వాతావరణంలో చేసుకునేందుకు ఆ పార్టీ నాయకులు, అభిమానులు సిద్ధం అవుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు గ్రామాల్లో బీఆర్ఎస్ జెండాలను ఎగుర వేసేందుకు జెండా దిమ్మెలను ముస్తాబు చేస్తున్నారు. దీంతోపాటు 27న వరంగల్ జిల్లాలో నిర్వహించే రజతోత్సవ సభకు వెళ్లేందుకు వాల్ పోస్టర్‌లను ఆవిష్కరించి ప్రచారం నిర్వహిస్తున్నారు. గ్రామాల నుంచి స్వచ్ఛందంగా ప్రజలు వచ్చేందుకు సిద్ధమయ్యారు. పల్లివాడ గ్రామంలో శుక్రవారం బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్ హాజరై కార్యకర్తలతో కలిసి రజతోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలోని బీఆర్ఎస్ దిమ్మెను శుభ్రపరిచి గులాబీ రంగు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రోజుకో కొత్త స్కీమ్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బంగడుపుకుంటుంది తప్ప ప్రజలకు ఒరగ బెట్టిందేమీ లేదన్నారు. కాంగ్రెస్ నాయకుల మాయ మాటలను నమ్మే స్థితిలో ప్రజలు లేరని, స్థానిక ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కంకణాల శేఖర్‌రెడ్డి, అవనగంటి నర్సింహ, కళ్లెం స్వామి, పావిరాల నర్సింహ, దండిగ చందు, దండిగ విజయ్ పాల్గొన్నారు.

ప్రతి గ్రామం నుంచి సభకు కదంతొక్కాలి

- బీఆర్ఎస్ అడ్డగూడూరు మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి

ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి

అడ్డగూడూరు, ఏప్రిల్ 25 : ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రతి గ్రామ నుంచి తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రం, మండలంలోని చిర్రగూడూరులో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి అధిక సంఖ్యలో సభకు తరలించాలని బీఆర్ఎస్ శ్రేణులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, మాజీ జడ్పీటీసీ శ్రీరాముల జ్యోతిఅయోధ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, మాజీ సర్పంచ్ కమ్మంపాటి పరమేశ్, మాజీ ఎంపీటీసీ పూలపల్లి జనార్దన్ రెడ్డి, బీఆర్ఎస్ అడ్డగూడూరు పట్టణాధ్యక్షుడు నాగులపల్లి దేవగిరి, నాయకులు గజ్జెల్లి రవి, దాసరి బాలరాజు, సోమిరెడ్డి పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు.

రజతోత్సవ సభ విజయవంతానికి కృషి చేయాలి

- మోత్కూరు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమేశ్

సమావేశంలో మాట్లాడుతున్న మోత్కూరు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమేశ్

మోత్కూరు, ఏప్రిల్25 : వరంగల్‌లో జరగనున్న రజతోత్సవ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడం కోసం ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త కృషి చేయాలని మోత్కూరు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పొన్నెబోయిన రమేశ్ అన్నారు. మండలంలోని ముశిపట్లలో శుక్రవారం బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పనితీరుకు, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలనకు ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ప్రజలను చైతన్యం చేయాలని తెలిపారు. సమావేశంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నెర్లకంటి మత్స్యగిరి, మాజీ ఎంపీటీసీ పానుగుళ్ల విష్ణుమూర్తిగౌడ్, బుషిపాక లక్ష్మీమారయ్య, నాయకులు పైళ్ల దయాకర్‌రెడ్డి, రాంపాక నాగయ్య, వెంకట్ రెడ్డి, గణేశ్, నెర్లకంటి శ్రీనివాస్, మెరుగు యాదగిరి, బుషిపాక యాదగిరి, హరీశ్, సైదులు, నాగరాజు, నర్సయ్య, యాదగిరి, సతీశ్, శ్రీకాంత్, మత్స్యగిరి పాల్గొన్నారు.

వరంగల్ సభతో అధికార పార్టీ నాయకుల్లో వణుకు

- ఆలేరు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్

సమావేశంలో మాట్లాడుతున్న గంగుల శ్రీనివాస్ యాదవ్

ఆలేరు టౌన్, ఏప్రిల్ 25 : వరంగల్‌లో బీఆర్ఎస్ రజతోత్సవ సభకు మండలంలోని ప్రతి ఊరు నుంచి తరలి రావాలని ఆలేరు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. ఆలేరు పట్టణంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్‌కు ఓటు వేసి మోసపోయామని ప్రజలు బాధపడుతున్నారని, రజతోత్సవ సభ ద్వారా కాంగ్రెస్ నాయకుల్లో వణుకు మొదలైందని తెలిపారు. ఈ సభ అనంతరం ప్రజలు ప్రభుత్వంపై తిరగబడడం ఖాయమని చెప్పారు. సమావేశంలో బీఆర్ఎస్ సెక్రటరీ జనరల్ రచ్చ రామనర్సయ్య, సర్పంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు బక్క రామ్‌ప్రసాద్, మందనపల్లి మాజీ సర్పంచ్ కోటగిరి పాండరి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ కోరుకొప్పుల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

సభకు తరలివచ్చి జయప్రదం చేయాలి

- బీఆర్ఎస్ వలిగొండ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి

వలిగొండ, ఏప్రిల్ 25 : వరంగల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు, అభిమానులు స్వచ్ఛందంగా తరలివచ్చి జయప్రదం చేయాలని బీఆర్ఎస్ వలిగొండ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సభ ద్వారా మాజీ సీఎం కేసీఆర్ పలు అంశాలపై దిశానిర్దేశం చేస్తారని తెలిపారు.

చాడ గ్రామంలో కొనసాగుతున్న పురావస్తు తవ్వకాలు

మోటకొండూర్, ఏప్రిల్25 : మండలంలోని చాడ గ్రామంలో పురావస్తు శాఖ అధికారుల ఆధ్వర్యంలో తవ్వకాలు కొనసాగుతున్నాయి. గ్రామానికి చెందిన భూమయ్య వ్యవసాయ పొలంలో అధికారులు తవ్వకాలు జరపగా పలు పురాతన అవశేషాలు లభ్యమయ్యాయి. మరికొన్ని నెలల పాటు తవ్వకాలు జరుపుతామని, అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు బుద్ధుడి విగ్రహం, గాజులు, పూసలు, నాణేలు, సున్నపు పలకలు, వివిధ వస్తువులు లభ్యం కాగా వాటిని గదిలో భద్రపరిచారు.

ఉగ్రదాడిని ఖండించిన న్యాయవాదులు



చౌటుప్పల్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

చౌటుప్పల్, ఏప్రిల్ 25 : జమ్మూ కశ్మీర్ పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ శుక్రవారం చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఎదుట నిరసన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానూభూతి తెలిపారు. ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాల్యం వెంకటాచలం, ప్రధానకార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి, రాపోలు వేణు, పల్లె స్వాతి, జెల్ల రమేశ్, జక్కర్తి శేఖర్, నకిరేకంటి జ్యోతి, ఖయ్యూం పాషా పాల్గొన్నారు.

ఉగ్ర మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలి

రామన్నపేట, : పహల్గాంలో ఉగ్ర మూకలు చేసిన మారణకాండపై కఠినచర్యలు తీసుకోవాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంఏ మజీద్, సీనియర్ న్యాయవాది కంపాటి యాదగి అన్నారు. శుక్రవారం మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేస్తూ రామన్నపేట కోర్టు విధులను బహిష్కరించి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి నకిరేకంటి మొగలయ్య, ఉపాధ్యక్షుడు యాదాసు యాదయ్య, సీనియర్ న్యాయవాదులు యాపాల కృష్ణారెడ్డి, జింకల ప్రభాకర్, కేమ రామదాసు, బాసరాజు అశోక్‌కుమార్, జగతయ్య, దినేశ్, శ్రీశైలం, బాలరాజు, సుక్క శ్రవణ్‌కుమార్, వెంకట్‌రెడ్డి, సత్తయ్య, కూనూరు శ్రీనివాస్, కందగట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉగ్రదాడిని ఖండిస్తూ ముస్లింల నిరసన

భూదాన్‌పోచంపల్లి మసీదులో నల్లబ్యాడ్జీలతో ముస్లింల నిరసన

భూదాన్‌పోచంపల్లి : కశ్మీర్‌లోని పెహల్గాం పర్యాటకులపై ఉగ్రవాద దాడికి నిరసనగా శుక్రవారం పట్టణ కేంద్రంలోని మదీనా మసీదులో నల్లబ్యాడ్జీలు ధరించారు. ఉగ్రవాదం నశించాలని ముక్తకంఠంతో నినాదాలు చేశారు. అంతకుము జుమా ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమామ్ సాబ్ అస్గర్ అలీ మాట్లాడుతూ అమాయకుల ప్రాణాలు బలిగొన్న ఉగ్రవాదాన్ని భారతదేశ నుంచి తరిమివేయాలన్నారు. ఇస్లాం అనేది కేవలం శాంతిని మాత్రమే బోధిస్తుందని, ఇస్లాంలో ఉగ్రవాదానికి తావులేదని తెలిపారు. మహమ్మద్ అలీ షరీఫ్, సయ్యద్ సాదక్, అఫ్జర్, అబ్దుల్ రహీమ్, ఖయ్యూమ్, వహీద్, ఖాజా, అబ్బాస్, ఫరాద్, అమ్జద్, సమీర్, అన్వర్, అబ్దుల్ రెహన్, అబ్దుల్ ఫారన్, హాజీ పాల్గొన్నారు.

భూమి హక్కులను కాపాడే భూ భారతి చట్టం

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్, పక్కన కలెక్టర్ హనుమంతరావు

అడ్డగూడూరు, ఏప్రిల్ 25: భూ భారతితో ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములకు మోక్షం కలుగనుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భూభారతిపై శుక్రవారం నిర్వహించిన అవగాహన సమావేశంలో కలెక్టర్ హనుమంతరావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి ఉన్న ప్రతి రైతుకు భూమి హక్కులను కాపాడేలా చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. బునాది గాని కాల్వకు రూ.267 కోట్లు మంజూరయ్యాయని త్వరలో పనులకు ప్రారంభించడానికి శంకుస్థాపన చేయనున్నామని తెలిపారు. మండలంలోని కోటమర్తి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా తీసుకొని భూభారతి చట్టాన్ని అమలు చేయాలని కలెక్టర్‌కు సూచించారు. అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీఓ కృష్ణారెడ్డి, తాసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీఓ శంకరయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్‌రెడ్డి, వైస్ చైర్మన్ చేడే చంద్రయ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాలెంల విద్యాసాగర్, చిత్తలూరి సోమన్న పాల్గొన్నారు.

డబుల్ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

ఆత్మకూరు(ఎం) డబుల్‌రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న పంచాయతీరాజ్ డీఈ మంగూలాల్

ఆత్మకూరు(ఎం), ఏప్రిల్ 25 : మండల కేంద్రంలోని మోత్కూర్-భువనగిరి ప్రధాన రోడ్డు నుంచి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వరకు నిర్మించనున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం పంచాయతీ రాజ్ డీఈ మంగూలాల్ పరిశీలించారు. రోడ్డు నిర్మాణం కోసం గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. ఆయన వెంట ఏఈ సుధాకర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ బగ్గునాయక్, కాంట్రాక్టర్ సతీశ్‌గౌడ్ తదితరులున్నారు.

తుక్కాపురం సందర్శించిన బీహార్ సర్పంచ్‌ల బృందం

తుక్కాపురం గ్రామ పంచాయతీ భవనం వద్ద మహిళా సంఘాల సభ్యులతో బీహార్‌కు చెందిన సర్పంచ్‌ల బృందం

భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 25 : మండలంలోని తుక్కాపురం గ్రామాన్ని బీహార్ రాష్ట్రానికి చెందిన 34మంది సర్పంచ్‌లు శుక్రవారం ఎన్ఐఆర్‌డీ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన అభివృద్ధి, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు, సమభావన సంఘాల పనితీరు పరిశీలించారు. గ్రామంలో బృహత్ పల్లె ప్రకృతి వనం, సెగ్రిగేషన్ షెడ్, గ్రామ నర్సరీ, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, మహిళా సమభావన సంఘాల సమావేశాలు, గ్రామ పంచాయతీ రిజిస్టర్, రికార్డ్స్ పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అమలు పరుస్తున్న చేయూత పెన్షన్లు, ఉపాధి హామీ పనులు, రైతు భరోసా, పల్లె దావఖాన, అంగన్వాడీ కేంద్రాల పనితీరు, గ్రామీణ మంచినీటి సరఫరా తదితర సంక్షేమ కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఎంపీడీఓ సీహెచ్ శ్రీనివాసరావు, ఎంపీఓ ఎం. దినకర్‌గౌడ్ తదితరులున్నారు.

ప్రైవేట్ దవాఖానలో వ్యక్తి మృతి

- డాక్టర్ నిర్లక్ష్యమే కారణమని బంధువుల ఆందోళన
- యాదగిరిగుట్ట పట్టణంలో ఘటన

ప్రశాంత్ నర్సింగ్ హోంలో మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు

యాదగిరిగుట్ట, ఏప్రిల్ 25 : విరేచనాలతోపాటు కడుపునొప్పితో ప్రైవేట్ దవాఖానలో చేరిన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ చెందాడు. ఆస్పత్రి నిర్వాహకుడైన ఆర్ఎంపీ వైద్యుడి నిర్లక్ష్యమే కారణమంటూ మృతుడి బంధువులు ఆందోళన చేశారు. ఈ సంఘటన యాదగిరిగుట్ట పట్టణంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన అన్నారం శివశంకర్(27) పట్టణంలోని యోగానంద నిలయం వెనుక ప్రాంతంలో హెయిర్ కటింగ్ సెలూన్‌తో జీవనం సాగిస్తున్నాడు. అతనికి భార్య, ఒక కూతురు ఉన్నారు. శుక్రవారం ఉదయం విరేచనాలు కావడంతో పాటు కడుపునొప్పిగా ఉందని స్థానికంగా ప్రశాంత్ నర్సింగ్ హోమ్‌కు వచ్చాడు. అందులోని ఆర్ఎంపీ వైద్యుడు ఉపేందర్ విరేచనాలు, కడుపునొప్పికి గ్లూకోస్ ఎక్కించడంతోపాటు రెండు ఇంజెక్షన్లు కూడా ఇచ్చాడు. కడుపునొప్పి తగ్గడంతో మూత్రం వస్తుందని శిశశంకర్ బెడ్‌పై నుంచి లేచి వెళ్తున్న క్రమంలో ఒక్కసారి కుప్పకూలాడు. అతనికి వెంటే ఆక్సిజన్ అందిస్తూ గంట పాటు పరిశీలనలో పెట్టగా నొప్పి తగ్గక పోవడంతోపాటు చాతి కుడి వైపు విపరీతంగా నొప్పితో అపస్మారకస్థితికి చేరుకున్నాడు. దీంతో అప్రమత్తమైన ఆర్ఎంపీ వైద్యుడు ఉపేందర్ తన కుమారుడైన డాక్టర్ ప్రశాంత్‌తో విషయం తెలియజేసి వీడియో కాల్‌లో మాట్లాడాడు. ఆ తర్వాత శివశంకర్‌కు గుండె నొప్పని పసిగట్టి మెరుగైన చికిత్స నిమిత్తం భువనగిరికి తరలించాలని ఆర్‌పీ వైద్యుడు చెప్పాడు. శివశంకర్ బంధువులు 108కు ఫోన్ చేయగా అక్కడికి ఆలస్యంగా చేరుకుంది. ఆ తర్వాత భువనగిరి ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఆర్ఎంపీ వైద్యుడు ఉపేందర్ నిర్లక్ష్యంతోనే శివశంకర్ మృతి చెందాడని బంధువులు ఆరోపించారు. సకాలంలో గుండెకు సంబంధించిన చికిత్సను అందిస్తే బతికేవాడంటూ మృతదేహంతో ప్రశాంత్ నర్సింగ్ హోం వద్ద బైఠాయించి ఆందోళన చేశారు. దీనిపై విచారణ జరిపి న్యాయం చేయాలని మృతుడి భార్య శ్రావణి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

వీడియో కాల్‌తోనే వైద్యం?

ప్రశాంత్ నర్సింగ్ హోం ఆర్ఎంపీ ఉపేందర్ కుమారుడైన డాక్టర్ ప్రశాంత్ పేరిట ఉంది. కానీ అక్కడ మాత్రం వైద్యుడు ప్రశాంత్ మాత్రం అందుబాటులో ఉండడని స్థానికులు తెలిపారు. డాక్టర్ ప్రశాంత్ హైదరాబాద్‌లో ఉంటూ పీజీ కోర్సును చేసేందుకు సిద్ధపడుతున్నట్లు సమాచారం. నర్సింగ్ హోంలో ఉపేందర్ అందుబాటులో ఉంటూ వైద్యాన్ని అందిస్తున్నాడని, ఏదైనా సీరియస్ రోగి వస్తే మాత్రం తన కుమారుడైన ప్రశాంత్‌కు వీడియో కాల్ చేసి పరిస్థితిని వివరించి వైద్యం చేస్తాడని తెలుస్తున్నది.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేఖబాబురావు

బాలంపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కనకుంట్ల రేఖబాబురావు

భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 25 : ప్రభుత్వం ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకుని మద్దతు ధర పొందాలని భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కనకుంట్ల రేఖబాబురావు తెలిపారు. మండలంలోని బాలంపల్లి గ్రామంలో శుక్రవారం ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చిన్నం శ్రీనివాస్, తాడూరి నరసింహ, రంగా కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, నాయకులు చిక్కుల వెంకటేశం, పాశం శివానంద్, ఎడ్ల శ్రీనివాస్, గు